WANTED REPORTERS
K24 NEWS

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ లో ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేయుటకు జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి: 9014529373

T/TG/2025/1001/6866/1155
తెలుగు కే న్యూస్
తెలంగాణ | డిజిటల్ తెలుగు దినపత్రిక | ఆంధ్రప్రదేశ్

సంపుటి:00 సంచిక:00 గురువారం 12-మార్చి-2026 పేజీలు:04 వెల:02

యాసంగిలో
ఆరుతడి పంటలకే
ప్రాధాన్యత ఇవ్వాలి: ఉత్తమ్



రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో, రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో రైతన్నలు వరి సాగును తగ్గించి ఆరుతడి పంటల వైపు మళ్లాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఎల్‌నినో ప్రభావం: ఆరుతడి పంటలే శ్రేయస్కరం

కోదాడ ప్రాంతంలో బుధవారం నాడు 'రెడ్లకుంట ఎత్తిపోతల పథకం' నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణంలో వస్తున్న మార్పులు, ఎల్‌నినో పరిస్థితులను రైతులు దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. నీటి లభ్యతను బట్టి తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగును ఎంచుకోవడం రైతులందరికీ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.


జల వనరుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

కృష్ణా మరియు గోదావరి నదుల పరిధిలోని జల వనరులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి రాజీ పడబోదని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఈ నదీ జలాల సమర్థవంతమైన పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గడచిన ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతల కష్టంతో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం ?? పంటలు పండాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. 'రైతు భరోసా', ఉచిత పంట బీమా వంటి ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రైతన్నల మేలు కోసమే తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన పునరుద్ఘాటించారు.

ఆ ఇద్దరు డబ్బు కొట్టుకోవడమే సరిపోయింది అంటూ
విజయసాయి తీవ్ర విమర్శలు



అధినేత విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాలపై మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరిలోనూ నిజమైన నాయకత్వ లక్షణాలు లేవని ఆరోపించారు. చంద్రబాబు తనను విజనరీ అని, జగన్ ప్రజా నాయకుడినని చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటారని విమర్శించారు. అయితే ప్రజా నాయకుడు ఎలా ఉండకూడదో చెప్పడానికి ఆ ఇద్దరినీ ఉదాహరణగా చూపించవచ్చని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాయకుడికి కేవలం రాజకీయ అనుభవం, అధికారం ఉంటే సరిపోదని.. ప్రజల సమస్యలను అర్థం చేసుకునే మనస్తత్వం, వారి బాధలతో మమేకమయ్యే భావోద్వేగ అనుబంధం (జుఎశీఅశీఱుశ్రీ జశీఅఅవష్ఱఅజఱ్ఱఎ) ఉండాలని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు.

ఎవరికీ దీ పార్టీ కాదు.. దేవుడిపై ప్రమాణం చేసిన విజయసాయి

చంద్రబాబు, జగన్‌లకు ప్రజలతో నిజమైన భావోద్వేగ అనుబంధం లేదని, అలాంటి అనుబంధం ఉన్నట్లు ప్రచారం చేసుకోవడంలో మాత్రం ఇద్దరూ ఆరితేరారని విజయసాయిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీ గ్రాహ్రా పై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ ఎవరికీ బీ టీమ్ (దీ ఒఖఎ) కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో దేవుడిపై ప్రమాణం చేస్తున్నానని పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయడం తమ ఉద్దేశం కాదని, స్వతంత్ర రాజకీయ ప్రత్యామ్నాయంగా గ్రాహ్రా ముందుకు సాగుతుందని ఆయన వ్యాఖ్యల ద్వారా సంకేతాలిచ్చారు. ఇప్పటికే వైసీపీపై విమర్శలు, యువ నాయకత్వానికి ప్రాధాన్యం వంటి ప్రకటనలతో వార్తల్లో నిలుస్తున్న విజయసాయిరెడ్డి తాజా వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో మరోసారి చర్చకు దారితీశాయి.

హైదరాబాద్‌లో 30 వేల ఇళ్లకు
గ్రీన్ సిగ్నల్!



మహా హైదరాబాద్ నగర పరిధిలో ఇళ్లు లేని పేదలు మరియు మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఎల్ఐజీ (ఖ×+) గృహాల ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్తున్న హౌసింగ్ బోర్డు, తాజాగా మిడిల్ ఇన్‌కమ్ గ్రూప్ (వీ×+) కుటుంబాల కోసం 'ఇందిరమ్మ ఎంఐజీ టవర్ల' నిర్మాణానికి భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

నగరంలో ఎంఐజీ టవర్ల నిర్మాణానికి అనువైన భూములను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో స్థలాలను రిజర్వ్ చేయగా, మరికొన్ని ప్రాంతాల్లో అన్వేషణ కొనసాగుతోంది.రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండి, వివాద రహితంగా ఉన్న ప్రభుత్వ భూములకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నారు.

భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే తాగునీరు, విద్యుత్ సరఫరా మరియు డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.+ ీశీఽవతీం:ఎల్ఐజీ ప్రక్రియ ముగియగానే ఎంఐజీ నోటిఫికేషన్‌క్యూఆర్ పరిధిలో మొదటి విడత ఎల్ఐజీ ఇళ్ల ప్రక్రియ పూర్తికాగానే, త్వరలోనే ఎంఐజీ నోటిఫికేషన్ విడుదల కానుంది.ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి కాగా, మరో 4 నియోజకవర్గాల్లో పరిశీలన జరుగుతోంది.

త్వరలో ఉప్పల్, జూబ్లీహిల్స్, చార్మినార్, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లోనూ నోటిఫికేషన్లు జారీ కానున్నాయి.

ఎలాంటి పైరవీలకు తావులేకుండా, పారదర్శకమైన ఆన్‌లైన్ పోర్టల్ ద్వారానే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. దరఖాస్తు విధానం, వార్షిక ఆదాయ ప్రామాణికత వంటి వివరాలు నోటిఫికేషన్‌లో స్పష్టం చేయనున్నారు.

నాలుగు వైపులా 30 వేల ఎంఐజీ ఇళ్లు

మధ్యతరగతి కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ నగరానికి నలువైపులా సుమారు 30,000 ఎంఐజీ ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒక్కో టవర్‌లోనూ అన్ని ఆధునిక హంగులతో కూడిన ఫ్లాట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు.మ్యాప్‌లు చూడండి

జిల్లా వారీగా ప్రణాళిక వివరాలు

హైదరాబాద్: 10,000 ప్లాట్లు

రంగారెడ్డి: 10,000 ప్లాట్లు

మేడ్చల్--మల్కాజిగిరి: 5,000 ప్లాట్లు

సంగారెడ్డి (క్యూఆర్ పరిధి): 5,000 ప్లాట్లు

సులభతర వాయిదాలు -- తక్కువ వడ్డీ రుణాలుమధ్యతరగతి కుటుంబాలపై ఒక్కసారిగా ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

టెట్ ఎగ్జామ్
వాయిదా



తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఇన్సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించ తలపెట్టిన టీజీటెట్ (ం+ుజు) పరీక్ష వాయిదా పడింది. పూర్వపు షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షను నవంబర్ 19న నిర్వహించాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాల వల్ల విద్యాశాఖ పరీక్ష తేదీలో మార్పులు చేసింది. నవంబర్ 19వ తేదీనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ం+ూజు) ద్వారా విద్యాశాఖ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు కూడా జరగనుండటంతో అభ్యర్థుల తీవ్ర గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందని అధికారులు భావించారు. ఈ రెండు ముఖ్యమైన పరీక్షలు ఒకే రోజు ఎదురవడం వల్ల ఉపాధ్యాయులకు కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, టెట్ పరీక్షను నవంబర్ 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.తెలంగాణ వార్తలు

నవంబర్ 17 నుంచి హాల్‌టికెట్లు.. అధికారిక వెబ్‌సైట్ వివరాలు!

పరీక్ష తేదీ మార్పునకు సంబంధించిన పూర్తి వివరాలను టెట్ కన్వీనర్ జి. రమేశ్ వెల్లడించారు. నవంబర్ 22న జరగబోయే ఈ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను అభ్యర్థులు నవంబర్ 17వ తేదీ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులందరూ విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌ష్ట్రజూం://ఎఽష్ట్రశీశీశ్రీవ-ఎబ్. వశ్రీఖఅశ్ట్రఖఅఖ.శ్ట్ర్ర శీజ. అ అనుసందర్శించి తమ వివరాలను నమోదు చేయడం ద్వారా హాల్‌టికెట్లను పొందవచ్చు. పరీక్ష తేదీ మారడంతో ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రిపరేషన్ కోసం మరికొద్ది సమయం లభించినట్లయింది. హాల్‌టికెట్లలో పేర్కొన్న సూచనల ప్రకారం అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు.

16, 17 తేదీల్లో తీరం దాటనున్న తుఫాన్!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరోసారి తుఫాన్ ముప్పు పొంచి ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. రానున్న వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అల్పపీడనం నుంచి తుఫాన్ ముప్పు వరకు

నవంబర్ 13న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ అల్పపీడనం క్రమంగా బలపడి తీవ్ర వాయుగుండంగా లేదా తుఫాన్‌గా మారే అవకాశం ఉంది.

తీరం దాటే తేదీలు మరియు ప్రాంతాలు

రూపొందిన ఈ తుఫాన్ నవంబర్ 16 మరియు 17 తేదీల్లో దక్షిణ కోస్తాంధ్ర అలాగే ఉత్తర తమిళనాడు తీరాల మధ్య తీరం దాటే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

వాతావరణంలో మార్పులు -- బలహీనపడే అవకాశం

ప్రస్తుతం వీస్తున్న పొడిగాలుల ప్రభావం వల్ల ఈ తుఫాన్ తీవ్రత తగ్గే అవకాశం కూడా ఉందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరం.



30వ రోజుకు చేరిన నిరసన.





తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిసీఎం, డిప్యూటీ సీఎం, వైద్యారోగ్య శాఖ మంత్రుల చిత్రపటాలను చూపిస్తూ సెల్ఫోన్స్ టార్చ్ లైట్ ను చూపిస్తూ వినూత్నమైన నిరసన తెలిపారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మెతో పల్లె, బస్తీ దవాఖానాల్లో వైద్య సేవలకు తీవ్ర అంతరాయం.. పేద రోగులకు తప్పని ఇబ్బందులు

నల్లగొండలోతమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారంతో 30వ రోజుకు చేరుకుంది. నెల రోజులకు చేరువవుతున్నా ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించకపోవడంతో ఉద్యోగులు వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి చిత్రపటాలకు ప్రణామాలు అర్పిస్తూ సెల్ ఫోన్ టార్చ్ వెలుతురుతో నిరసనను తెలుపుతూ తమ జీవితములలో ఇప్పటి నుండి వెలుగు రావాలని వినూత్నగంగా వారి ఆవేదనను వ్యక్తపర్చినారు . ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వైద్య సేవలకు దూరమవుతున్న పేదలు

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మె ప్రభావం క్షేత్రస్థాయిలో వైద్య సేవలపై స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని పల్లె దవాఖానాలు, పట్టణాల్లోని బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో సేవలకు అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాథమిక వైద్య సేవలు సక్రమంగా అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా సమీపంలోని ప్రభుత్వ వైద్య కేంద్రానికి వెళ్లే నిరుపేదలు ప్రస్తుతం వైద్య సేవల కోసం ఇతర ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటోంది.

చలికాలంలో మరింత ఇబ్బందులు

చలికాలం ప్రారంభం కావడంతో జలుబు, దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు తదితర అనారోగ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో గ్రామీణ, పట్టణ పేదలకు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో సిబ్బంది కొరత, సమ్మె ప్రభావం కారణంగా వైద్య సేవలు ఆశించిన స్థాయిలో అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, రోజువారీ కూలీలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ప్రభుత్వం స్పందించాలంటున్న ఉద్యోగులు

జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ప్రజారోగ్య సేవల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వీరి పాత్ర ఎంతో కీలకం. అయినప్పటికీ తమ ఉద్యోగ భద్రత, వేతనాలు, రెగ్యులరైజేషన్ తదితర సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సమ్మె బాట పట్టినట్లు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 30 రోజులుగా ఆందోళన కొనసాగుతున్నా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు ముఖ్యంగా పేదలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంతో పాటు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు , ఆర్ బి ఎస్ కే డిఆర్. ప్రియాంక, డి ఆర్ నితిన్,మైక్రోబయాలజిస్ట్ ఉపేందర్,, ఎం ఎల్ హెచ్ పి ప్రతిభ,మౌనిక, సౌమ్య,డెంటల్ టెక్నీషియన్ శ్రీనివాస్,డాక్టర్ గణేష్, ఆడియోలజీ డిపార్ట్మెంట్ అనిల్, బోడుపల్లి రమేష్,ఎండీ ఖలీమ్ , డాక్టర్ టి.రవి, ఎంఎల్‌హెచ్‌పీలు, నర్సింగ్ అధికారులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు,ల్యాబ్ టెక్నిషన్స్, డాటాఎంట్రీ ఆపరేటర్స్,ఇతర ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

కాళేశ్వరంపై కక్ష కట్టారు,
పాలమూరును పండబెట్టారు -- కేటీఆర్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టిసీమ ద్వారా గోదావరి నీళ్లను, పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. సభలో మాట్లాడిన ఆయన, ఏపీ సీఎం చంద్రబాబు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం వరకు కృష్ణా నీళ్లను పట్టుకెళ్తుంటే, ఇక్కడ రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అసమర్థత వల్లే పాలమూరు ఎత్తిపోతల పథకం మూలనపడిందని, సాగునీరు అందక రాష్ట్రంలో చెరువులు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతాంగానికి ఎంతో ధైర్యాన్నిచ్చిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ సర్కార్ నిలిపివేసిందని కేటీఆర్ మండిపడ్డారు. రైతులకు ఆసరాగా నిలిచిన 'రైతుబంధు', అండగా ఉన్న 'రైతుబీమా' పథకాలను బంద్ చేసి రైతుల పొట్టగొడుతున్నారని ధ్వజమెత్తారు. నీటి నిర్వహణ చేతగాక క్రాప్ హాలిడేల పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ కక్షసాధింపు చర్యలు పక్కనపెట్టి, ఎండిపోతున్న పంటలను కాపాడటంతో పాటు రైతు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.



మహా పాదయాత్రకు గన్నేరువరం నుంచి

1000 పైగా మందిని తరలింపు!



తెలుగు కేన్యూస్ (నవంబర్ 11) గన్నేరువరం మండల ప్రతినిధి ఈనెల 18న కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు గన్నేరువరం మండలం నుంచి 1000 పైగా మందిని తరలించే విదంగా సన్నాహాలు చేస్తున్నట్లు బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నీకేష్ తెలిపారు.మహాపాదయాత్ర సన్నాహక సమావేశం సందర్భంగా బుధవారం మండల పార్టీ కార్యాలయం లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నికేష్ మాట్లాడుతూ కాంగ్రెస్, తదితర విపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజాక్షేత్రంలో తిప్పికొట్టేందుకే ఈ మహా పాదయాత్ర ఉద్దేశ్యమని పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కో– ఆర్డినేటర్ సుగుర్తి జగదీశ్వరా చారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ,ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లక్ష్యంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. అక్రమాలను సరిచేయడం అవసరమని,సుప్రీంకోర్టు సైతం ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సహేతుకమైనదిగా స్పష్టం చేసిందని తెలిపారు.మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించకూడదా అని ప్రశ్నించారు.ఒకే వ్యక్తికి రెండు,మూడు చోట్ల ఓట్లు ఉంటే వాటిని తొలగించి ఒకే చోట ఓటు హక్కు ఉండేలా చూడటం,ఓటు హక్కు లేని అర్హులకు హక్కు కల్పించడం,అక్రమంగా విదేశాల నుంచి వలస వచ్చి ఓటు హక్కు పొందినవారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడం ఎన్నికల వ్యవస్థ పారదర్శకతకు అవసరమని అన్నారు. ఈ అంశాలపై చర్చించకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో గత పన్నెండున్నర సంవత్సరాలుగా దేశంలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని,అవినీతి ఆరోపణలకు తావులేని పారదర్శక పాలన అందిస్తున్న విషయాన్ని ,ప్రపంచ దేశాలు సైతం మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నాయని తెలిపారు.ఈ పాదయాత్ర కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకులు,మహిళా ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గన్నేరువరం మండలంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులను సమీకరించి 1000 మందిని కరీంనగర్ లో జరిగే పాదయాత్రలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ నెల 18న జరిగే మహా పాదయాత్రను విజయవంతం చేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని తిప్పర్తి నీకేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ సీనియర్ బీజేపీ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి బొమ్మాడి సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాంతలా శ్రీనివాస్ రెడ్డి,మండల కార్యదర్శి చెకిళ్ల చంద్రయ్య, బండి తిరుపతి,అటికం రామచంద్రం, మచ్చ బాలరాజు, గజ నర్సింస్వామి, మునిగంటి సత్తయ్య, పుల్లెల జగన్,జిల ఎల్లయ్య, కర్ర శ్రీకాంత్ రెడ్డి, చొక్కాల్లా రాజకుమార్, చింతల మహేష్, అటికం రమేష్,బోయిని వేణు,జిల కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాతంగి శిరీష అనిల్ కు ఘన సన్మానం



తెలుగు కే న్యూస్ నవంబర్ 11/గన్నేరువరం గన్నేరువరం మండలంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఏఇ వో సాయి కృష్ణారెడ్డి, నూతనంగా ఎన్నుకోబడిన బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాతంగి శిరీష,అనిల్, మరియు డైరెక్టర్లు నందికొండ తిరుపతిరెడ్డి మైసంపల్లి తిరుపతి దేశరాజ్ అనిల్ జే ల్ల రాజేశ్వరిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు సర్పంచ్ మ్యాదరి శ్రీనివాస్ రేపాక బాబు పారువేల్ల సర్పంచ్ లక్ష్మి రాంరెడ్డి, చీమలకుంటపల్లె సర్పంచ్ ప్రకాష్, ఖానీంపేట్ సర్పంచ్ కర్నె చెంద్రయ్య, నందికొండ ఆంజ్జి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రముఖ నాయకులకు దీపావళి శుభాకాంక్షలు..



శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్.. బీఆర్ఎస్ పార్టీ ప్రముఖ నాయకులకు అట్టేపల్లి రామప్రభు బుధ వారం తన అనుచరగణంతో కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కూకట్‌పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ,సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావులని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభుతో పాటు అట్టేపల్లి పురుషోత్తం, జి. ప్రసాద్, సయ్యద్ హనీఫ్, వై. శ్రీనివాస్ గౌడ్, ఎండీ నజీర్, మోహన్, యాకన్న, దాస్ నాయక్, సాగ్గం బిక్షపతి, సనిగరపు శ్రీనివాస్, కృష్ణ, సాయి గౌడ్, ప్రదీప్, కె. శ్రీను, కె. రాజు, అరుణ్ కుమార్, సంగయ్య, చి. శ్రీరామ్, అట్టేపల్లి ప్రశాంత్, అడప అజయ్ తదితరులు పాల్గొన్నారు.

14న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం..



శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్.. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంమియాపూర్ మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ పరిధిలోని నివృతి హోమ్స్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ, ముందస్తు వైద్య పరీక్షలు మరియు నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ తెలిపారు.ఈ వైద్య శిబిరం శనివారం, నవంబర్ 14, 2026న ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు, నివృతి హోమ్స్ కమ్యూనిటీ హాల్, సెంథియా గ్లోబల్ స్కూల్ ఎదురుగా, బీకే ఎన్‌క్లేవ్, మియాపూర్ లో నిర్వహించనున్నారు.
ఈ కార్యక్రమానికి నివృతి హోమ్స్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్స్ సహకారం అందిస్తున్నాయి.ఉచితంగా అందించే వైద్య సేవలుశిబిరంలో ప్రజలకు ఈసీజి పరీక్ష, బీపీ పరీక్ష, ఆర్థోపెడిక్ వైద్య పరీక్ష, ఎముకలకు సంబంధించిన పరీక్షలు, కంటి పరీక్ష, ఈఎన్‌టీ పరీక్షలు, కన్సల్టేషన్, కార్డియాలజీ కన్సల్టేషన్, శిశు వైద్యుల కన్సల్టేషన్, గైనకాలజీ కన్సల్టేషన్, జనరల్ ఫిజిషియన్ కన్సల్టేషన్, ఆర్థోపెడిక్ కన్సల్టేషన్ ఉచితంగా అందించనున్నారు.అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు ఉచిత మందులు మరియు వైద్య చికిత్స అందించనున్నారు. హాస్పిటల్‌లో చికిత్స పొందాల్సిన అవసరం ఉన్న ప్రజలకు ఉచిత రవాణా మరియు భోజన సదుపాయం కూడా కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గత వైద్య శిబిరాల ద్వారా అనేక మందికి ఉచితంగా మెరుగైన వైద్యం ఇదే విధంగా గతంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాల ద్వారా పలువురు పేదలు , అవసరమైన వారు ఉచితంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు, కంటి ఆపరేషన్లు, ప్రసవ సేవలు, వివిధ రకాల శస్త్రచికిత్సలు వంటి అనేక వైద్య సేవలను పొందారని నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు తదుపరి చికిత్సలు కూడా అందిస్తూ, ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ట్రస్ట్ కృషి చేస్తోందన్నారు.
ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలందించేందుకు సహకరిస్తున్న మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్స్ యాజమాన్యానికి యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో మమతా హాస్పిటల్స్ అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.
ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలిఅని తెలిపారు.
ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకోవడం, అవసరమైన వైద్య సలహాలు పొందడం ద్వారా పలు ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు మరియు కుటుంబ సభ్యులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.
సామాజిక సేవకు అంకితమైన యలమంచి ఉదయ్ కిరణ్
యలమంచి ఉదయ్ కిరణ్, సమాజ సేవ, విద్య, ఆరోగ్యం, సాధికారత మరియు పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.
యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు , చైర్మన్‌గా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు మరియు ఇతర అవసరమైన వర్గాలకు వివిధ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.
ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు ఉచిత వైద్య మరియు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు.
సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా పలు పురస్కారాలు
సామాజిక సేవా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా యలమంచి ఉదయ్ కిరణ్‌కు హానరరీ డాక్టరేట్ ఇన్ సోషల్ సర్వీస్ ఇంటర్నేషనల్ జి హెచ్ పి యూనివర్సిటీ, సేవా రత్న నేషనల్ అవార్డు ఫర్ హ్యూమానిటేరియన్ సర్వీస్, బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు -- ప్రెస్ వింగ్స్ క్లబ్, సేవా రత్న అవార్డు -- కమ్మ ఐకాన్ ట్రస్ట్, అబ్దుల్ కలాం నేషనల్ సేవా రత్న పురస్కారం -- విశ్వ ఆర్ట్స్ , మేనేజ్‌మెంట్ కళాక్షేత్రం తదితర పురస్కారాలు లభించాయి.

పంట కోత ప్రయోగాలపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి నవంబర్ 11 తెలుగు కే న్యూస్
మండలంలోని రైతు సేవా కేంద్రంలో పంట కోత ప్రయోగాలను సి సి ఈ నిర్వహణపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సి.హెచ్. దీప, సహాయ గణాంక అధికారి ఎ స్ ఓ టి.ఎన్. ఉదయ్ శంకర్ పాల్గొని పంట కోత ప్రయోగాల ప్రాముఖ్యత, నిర్వహణ విధానం, క్షేత్రస్థాయిలో పాటించాల్సిన నిబంధనలు, పంట దిగుబడి అంచనా వేసే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.సి సి ఈ యాప్‌లో సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలియజేశారు. పంట దిగుబడి అంచనాలు ఖచ్చితంగా ఉండటం ద్వారా పంటల బీమా పరిహారం నిర్ణయించడంలో, పంట కోత ప్రయోగాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.

తవణంపల్లి మండలంలోని పాఠశాలు తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ



తవణంపల్లి/నవంబర్ 11 (తెలుగు కే న్యూస్) :తవణంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తవణంపల్లి మరియు అరగొండ (బాలుర) పాఠశాలలను చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ తనిఖీ చేయడం జరిగింది. తవణంపల్లి,అరగొండ బాలుర విద్యార్థుల విద్యా ప్రమాణములను పరిశీలించడం జరిగినది. విద్యార్థుల విద్యా ప్రమాణములకు సంబందించి ఉపాధ్యాయులతో సమావేశమై చర్చించడం .10 తరగతి విద్యార్థుల ఎస్ ఎస్ సి -2027 పబ్లిక్ పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాదించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, భువనేశ్వరి మరియు ఉపాధ్యాయులు, సి ఆర్ పి చిట్టిబాబు పాల్గొన్నారు.

జలసిరి పథకం పనుల నాణ్యతపై అధికారుల సంతృప్తి



నిజామాబాద్ జిల్లా, జక్రాన్‌పల్లి మండలం, నవంబర్ 11: తెలుగు కే న్యూస్ ప్రతినిధి.
జక్రాన్‌పల్లి మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో బుధవారం జలసిరి పథకంలో భాగంగా చేపడుతున్న ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్‌పిట్స్ పనులను డి ఎల్ పి ఓ శివకుమార్, ఎం పి ఓ రాజేష్ పరిశీలించారు.
ఈ సందర్భంగా పనుల నాణ్యతను పరిశీలించిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులను నాణ్యతతో చేపడుతూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పల అరుణ్ కుమార్, ఉపసర్పంచ్ గంగారం, పంచాయతీ కార్యదర్శి నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్ అపర్ణ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక సోమవారాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి.



సిద్దవటం, తెలుగు కే న్యూస్ నవంబర్ 11కార్తీక సోమవారాల్లో లంకమల అభయారణ్యంలోని నిత్యపూజ కోనలో వెలసిన నిత్యపూజయ్య స్వామిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆలయ ఈఓ సురేష్ కుమార్ రెడ్డి, చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ యాదవ్ కోరారు. ఈ మేరకు బుధవారం సిద్దవటం ఎస్సై హరికను కలిసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు తగిన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ట్రాఫిక్ అంతరాయం వాటిల్లకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని వారికి తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే దేశిని చిన మల్లయ్య సేవలు మరువలేనివి



హుస్నాబాద్ నవంబర్ 11(తెలుగు కే 24 న్యూస్)హుస్నాబాద్ ప్రాంత ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే, ప్రజా నాయకుడు స్వర్గీయ దేశిని చిన మల్లయ్య గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు, ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో జన్మించిన దేశిని చిన మల్లయ్య ఇందుర్తి నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు విశేష సేవలందించారని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడిగా వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా, భూ ఆక్రమణలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించడంతో పాటు కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి దేశిని చిన మల్లయ్య అని గుర్తు చేశారు.ప్రజా ఉద్యమాల ద్వారా సమాజ మార్పు కోసం జీవితాంతం కృషి చేసిన దేశిని చిన మల్లయ్య జీవితం నేటి రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిదాయకమని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు జయంతి వేడుకలు అసిస్టెంట్ కమాండెంట్, రాజశేఖర్



సిద్ధవటం తెలుగు కే న్యూస్ , నవంబర్ 11 మండలంలోని, భాకరాపేట సమీపాన ఏపీ ఎస్పీ 11 వ పోలీస్ పటాలయంలో బుధవారం మౌలానా, అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పోలీస్ కమాండెడ్ ఆనంద్ రెడ్డి ఆదేశాలతో సమాజానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెడ్ రాజశేఖర్ మాట్లాడుతూ, దేశ విద్యారంగా అభివృద్ధికి జాతీయ సమైక్యతకు మరియు స్వాతంత్ర ఉద్యమానికి ఆయన చేసిన విశేష సేవలను గుర్తించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు, బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ధర్మారం కేంద్రంగా నూతన గ్రామ పంచాయితీని ఏర్పాటు చెయ్యాలి.



హోజీపూర్ గ్రామ పంచాయితిలో భాగంగా ఉండి.అత్యధిక ఓట్లు 650,జనాభా 1300 ఉన్న సబ్బపల్లి,ధర్మారం గ్రామాలను కలిపి ధర్మారం కేంద్రంగా నూతన గ్రామ పంచాయితీని ఏర్పాటు చెయ్యాలని గ్రామ పెద్దలు మాదవి రాము,బత్తుల మధు గార్లు ధర్మారంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అదితిగా హాజరైయి వారి డిమాండ్ కు, చేయబోయే పోరాటాలకు మద్దతు తెలిపిన సంకె రవి జూ×(ఊవీ) మంచిర్యాల జిల్లా,దీఖీ రాష్ట్ర కన్వీనర్,దాసరి రాజేశ్వరి జూ×(ఊవీ) మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు,

కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి సిపిఐ నాయకులు డిమాండ్



తెలుగు కే న్యూస్ నవంబర్ 11 గన్నేరువరం మండలంలోని వడ్లు కొనుగోలు కేంద్రాలని సిపిఐ నాయకులు బుధవారం రోజున పరిశీలించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే వరి కోతలు మొదలై కేంద్రాలకు వడ్లు వస్తున్నాయని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రైతుల దగ్గర దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను దగా చేస్తున్నారని మండిపడ్డారు. దళరులు తూకం వేసే పద్ధతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలనీ అన్నారు. ప్రభుత్వం చోరువా చూపి మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతల అంజిరెడ్డి మండల కార్యదర్శి చొక్కుల శ్రీశైలం మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య గన్నేరువరం గ్రామ కార్యదర్శి బోయిని మల్లయ్య, బొమ్మ కంటి ఆంజనేయులు చారి, మండల నాయకులు ఎండీ నాయిమ్ బుట్ల భాస్కర్, రాపోలు,రాజమల్లు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి మండల గ్రామాలకు ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పించాలి



కొలుగూరి విజయకుమార్ కే న్యూస్ టౌన్ రిపోర్టర్ మందమర్రి. నవంబర్ 11. మందమర్రి మండల గ్రామాల ప్రజల నుండి నేన్నాల మండల గ్రామాల ప్రజలు మందమర్రి మండల కేంద్రం విద్యా వైద్య పాలు కూరగాయలు వ్యవసాయ సంబంధ ఉత్పత్తులు మందమరి పట్టణానికి వచ్చి విక్రయించుకుంటారు గతంలో మండల గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రవాణా సౌకర్యం లేక పేద విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదివేవారు ఆర్థిక భారం భరించలేక వేల రూపాయల అద్దె మంచిర్యాల జిల్లా కేంద్రంలో భరించలేని పరిస్థితులలో చదువులను మానుకొని కూలీలుగా మారిపోయారు కార్మిక గనులు ఉపాధి శాఖ మంత్రి వివేక్ చొరవతో గుడిపల్లి వెంకటాపూర్. అవడం మందమరి టూ మంచిర్యాల బస్సు ప్రారంభించడంతో కిక్కిరిసిన జనాలతో ప్రయాణం చేస్తున్నాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 280 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు

భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం

ఆజాద్ సేవలు చిరస్మరణీయం..



చందానగర్ తెలుగు కె న్యూస్: భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని టీపీసీసీ సెక్రటరీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆయన జన్మదిన వేడుకలు నియోజకవర్గంలోనీ చందానగర్ లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారు. 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించిన ఆయన స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప విద్యావేత్తగా, రచయితగా గుర్తింపు పొందారనీ తెలిపారు.

1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1958 ఫిబ్రవరి 22 వరకు ఆ పదవిలో కొనసాగారు. దేశంలోని ప్రతి చిన్నారికి విద్య అందాలని, 14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య కల్పించాలని ఆకాంక్షించారు. మహిళా విద్య, సాంకేతిక విద్య, ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు.

ఆయన కృషితో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), ఐఐటీ ఖరగ్‌పూర్ వంటి విద్యాసంస్థల అభివృద్ధికి పునాదులు పడ్డాయి. సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీల ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమని విశ్వసించారు.

ఆయన జన్మదినమైన నవంబర్ 11ను ప్రతి సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. విద్యారంగానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా 1992లో మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత రెడ్డి, రంగారెడ్డి జిల్లా మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఆయాజ్ అహ్మద్ ఖాన్ లేబర్ సెల్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, చంద్ర మౌళి, గఫూర్, అనిత, పార్వతి, శాంత, జయ తదితరులు పాల్గొన్నారు.

అధిక వడ్డీల వ్యాపారం చేసే వ్యక్తులకు ఏకలవ్య నగర్ కాలనీకి ఎలాంటి సంబంధం లేదు!



తెలుగు కే న్యూస్ ఎల్బీనగర్ మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ గారికి మరియు తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ వారికి తెలియజేస్తూ మా కాలనీ అంటే ఏకలవ్య నగర్ మా కాలనీ కమిటీ సభ్యుల నుండి పోలీస్ శాఖ వారికి విజ్ఞప్తి గత శుక్రవారం రోజు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో మా యొక్క కాలనీలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది ఆకస్మిక తనిఖీల్లో మా కాలనీ ప్రజలందరూ సహకరించారు సిపి మేడం గారు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఆ యొక్క ప్రెస్ మీట్ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ మద్యం బాటిళ్లు ప్రామిసరీ నోట్లు చెక్కులు రౌడీషీటర్ దొరికారు అదేవిధంగా పేపర్ లేని విచక్ర వాహనాలు దొరికాయి .అక్కడ దొరికిన ప్రామిసరీ నోట్లకు మరియు పేపర్లు లేని ద్విచక్ర వాహనాలకు మా యొక్క ఏకలవ్య నగర్ కాలనీకి ఎటువంటి సంబంధం లేదు ఆ ప్రెస్ మీట్ లో రెండు కాలనీల పేర్లు ప్రస్తావించారు ఎరుకల నాంచారమ్మ కాలనీ వెంకటరమణ కాలనీ కానీ ఏకలవ్య నగర్ కాలనీలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు కాలనీలో ఎటువంటి మీ పట్టుబడలేదు కానీ ప్రముఖ వార్త పత్రికలలో మాత్రం మా కాలనీ బోర్డు చూపిస్తూ ఎన్నో కథనాలు ప్రచురితమైనాయి కాబట్టి మేము అందరం మనోవేదనకు గురికావడం జరుగుతుంది చుట్టూ పక్కన కాలనీ వాళ్లు మమ్మల్ని కించపరిచి మాట్లాడటం జరుగుతుంది మా కాలనీ ఏర్పడి 25 సంవత్సరాల అవుతున్నది ఇక్కడ ఉన్నవాళ్లు అందరూ రోజువారి కూలీ పనులు చేసుకుంటూ కొందరు ఆటో డ్రైవర్లు ట్రాక్టర్ డ్రైవర్లు కార్ డ్రైవర్లుగా పని చేసుకుంటూ జీవన కొనసాగిస్తున్నారు. మా యొక్క కులవృత్తి బుట్టలు గంపలు అల్లుకోవడం మా కులవృత్తి. మా కులవృత్తి అంతరించి పోతుం డడంద్వారా మేము పొట్టకూటి కోసము కాయ కష్టం చేసుకుని బ్రతుకుతున్నాము. మల్కాజిగిరి సిపి మేడం గారికి అదేవిధంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి మా యొక్క విన్నపం సిపి మేడం ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ అధిక వడ్డీలకు ఎరుకల వారు ప్రజలను మధ్యతరగతి అధిక మధ్య తరగతి వాళ్లను వేధిస్తున్నారని తెలిపారు. ఎరుకల వారు అని సంబోధించడం మాకు చాలా బాధాకరం సిపి మేడం గారికి తెలియజేయునది విషయం ఏమిటంటే ఎవరైనా అధిక వడ్డీకి వ్యాపారం చేసే వాళ్ళు ఉన్నారని తెలిసిన ట్లయితే వారి పై అయ్యొక్క కాలనీ పై కుటుంబాలపై సోదాలు నిర్వహించాలని చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకున్న మా కాలనీ పూర్తి మద్దతు ఉంటుంది. మా కాలనీ లో ఎటువంటి పత్రాలు బైకులు దొరకలేదు కానీ వార్తాపత్రికల్లో మా యొక్క కాలనీ లోదొరికినట్లు చూపడం ద్వారా మా పిల్లల్లో అభద్రత భావం మా మీద ప్రజలకు చులకన భావంఏర్పడుతుంది. కాబట్టి పోలీస్ శాఖ వారికి మా విన్నపం ఏమిటంటే మాకాలనీలో ఎలాంటివి దొరకలేదు కాబట్టి వాటిని మా కాలనీకి ఆపాదించవద్దని మేము ఎప్పుడైనా పోలీసు వారికి మా కాలనీ తరఫున సహకరిస్తామని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమం లో ఏకలవ్య నగర్ కాలనీ ట్రెజరర్ సిద్ధిని స్వామి. వైస్ ప్రెసిడెంట్ కోనేటి మల్లేష్, పెద్ద శీను, ,ఆర్గనైజింగ్ సెక్రటరీ కౌన్ రెడ్డి లింగస్వామి, కోనేటి కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ కూతాడి నవీన్, కౌన్ రెడ్డి రాములు, కోనేటి ధనుంజయ, కోనేటి అశోక్,దేవరాయ శివ, రుద్రాక్ష నాగార్జున, నిమ్మల సుదర్శన్,కోనేటి బక్కయ్య, కావడి నరసింహ, కుతాడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షార్ట్ ఫిల్మ్ పోటీల్లో తృతీయ స్థానం...చిత్ర దర్శకుడు పొట్టాల నాగరాజు ను సన్మానించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల జిల్లాతేదీ: 11-11-2026 తెలుగు కె న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం,పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ పోలీస్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ షార్ట్ ఫిల్మ్ పోటీల్లో రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎంపిక చేసి పంపిన 'భరోసా' షార్ట్ ఫిల్మ్ తృతీయ స్థానం సాధించింది.మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్వ గ్రామానికి చెందిన ...చిత్ర దర్శకుడు పొట్టాల నాగరాజు గారి దర్శకత్వంలో రూపొందించిన 'భరోసా' షార్ట్ ఫిల్మ్ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించడం పట్ల రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా దర్శకుడు ...చిత్ర దర్శకుడు పొట్టాల నాగరాజు ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల నమ్మకం, భరోసాను మరింత పెంపొందించే విధంగా షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించాలని సీపీ సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు,ట్రాఫిక్ నిబంధనలు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన, చైతన్యం కలిగించేలా నాణ్యమైన షార్ట్ ఫిల్మ్‌లను ప్రొఫెషనల్ స్థాయిలో రూపొందించాలని తెలిపారు.

సృజనాత్మకతతో పాటు సామాజిక బాధ్యతను ప్రతిబింబించే చిత్రాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని సీపీ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే సందేశాత్మక చిత్రాలను రూపొందించి పోలీస్ శాఖకు,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని...చిత్ర దర్శకుడు పొట్టాల నాగరాజు ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐబీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

హుస్నాబాద్ బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందుర్తి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ శ్రీ దేశిని చిన్న మల్లయ్య వర్ధంతి కార్యక్రమం



హుస్నాబాద్ నవంబర్ 11(తెలుగు కే 24 న్యూస్)హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈరోజు ఇందుర్తి మాజీ శాసనసభ్యులు, బడుగు బలహీన వర్గాల నాయకులు స్వర్గీయ శ్రీ దేశిని చిన్న మల్లయ్య గారి వర్ధంతి కార్యక్రమాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక కన్వీనర్ మరియు తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మార్క అనిల్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిగురు మామిడి మండలం మారుమూల గ్రామం బొమ్మనపల్లి లో పుట్టిన దేశిని చిన్నమల్లయ్య గారు.. రైతంగా సాయిధ పోరాటానికి ఆకర్షితులై అందులో చేరడం జరిగింది.. అప్పటినుంచి బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన కార్మిక సంఘాల పక్షాన నిరంతరం పోరాడుతూ.. 20 సంవత్సరాలు బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ గా, సొసైటీ అధ్యక్షునిగా, హుస్నాబాద్ సమితి అధ్యక్షునిగా 20 సంవత్సరాలు ఇందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులుగా సుదీర్ఘకాలం ప్రజాక్షేత్రంలో సేవలందించారు.. ప్రతి ఒక్కరిని బంధుత్వంతో పలకరిస్తూ.. అందరి అభిమానాన్ని సంపాదించుకొని ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా వరద కాలువల నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేశారు.. కల్లుగీత కార్మికుల రక్షణకు సొసైటీల నిర్మాణం కోసం కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి పోరాటం చేసి అనుకున్నది సాధించారు.. కార్మిక వర్గాల పక్షపాతిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, చివరకు తెలంగాణ రైతాంగ పోరాట సమితి ఏర్పాటు చేసి వృద్ధాప్యంలో కూడా ప్రజల కోసమే నిత్యం పనిచేశారు.. ఆ మహనీయుని స్మరిస్తూ.. హుస్నాబాద్ పట్టణంలో విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు రైతుల కోసం చేసిన వారి పోరాటాన్ని గుర్తిస్తూ.. గౌరవెల్లి ప్రాజెక్టుకు వారి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.. వారి వారసునిగా ఈ ప్రాంతంలో బహుజన నాయకుడిగా గత ఎన్నికలలో గెలిచిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు.. ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, గ్రంధాలయ మాజీ చైర్మన్ కె. లింగమూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు బొలిశెట్టి శివయ్య, బీసీ ఐక్యవేదిక నాయకులు మేకల వీరన్న యాదవ్, వివి రమణ, వెన్న రాజు,నాంపల్లి సమ్మయ్య, నాయిని రజిత, కౌన్సిలర్లు పూదరి వరప్రసాద్, వైద్యం కిరణ్, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, సావుల మంజుల, వల్లపు రాజు యాదవ్,ముక్కెర సంపత్, బత్తుల రవీందర్, బత్తుల చంద్రమౌళి, కోహెడ కొమరయ్య గౌడ్, బుర్ర వెంకట్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, గట్టు రాములు గౌడ్,కోయడ రాజు, మామిడి తిరుపతి, మార్క శ్రీనివాస్ గౌడ్, నాయిని రజిత,చెప్పాల శ్రీధర్ గౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్,ఎండి హసన్, బండి కుమార్ గౌడ్, కలపెల్లి వెంకటస్వామి, ఇంతియాజ్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, బొమ్మ గాని ప్రశాంత్ గౌడ్, దుద్దెడ శ్రీనాథ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు .

""నేడే కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అభివృద్ధి కార్యక్రమాలు""

జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్ (11నవంబర్) చేర్యాల:-
12వ తేదీన, గురువారం
జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు
చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం రోజున నిర్వహించనున్న కార్యక్రమాల లో హాజరుకావాలని, చేర్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంజ మల్లేశం, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ లు కోరారు.1. ఉదయం 9:30 గంటలకు: కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుంటారు.2. ఉదయం 10:30 గంటలకు: చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం, 3. ఉదయం 11:00 గంటలకు: చేర్యాల కళ్యాణి గార్డెన్స్‌లో శ్రీ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు.4. మధ్యాహ్నం 12:00 గంటలకు: బచ్చన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం.5. మధ్యాహ్నం 1:00 గంటలకు: బండనాగారంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి వద్ద భోజన కార్యక్రమం.6. సాయంత్రం: జనగామ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి వద్ద భోజన కార్యక్రమం ఉంటుంది,ఈ కార్యక్రమాలన్నింటిలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పాల్గొంటారని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు

హమాలీ కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు దిశగా మంత్రి డా. వివేక్ వెంకటస్వామి గారి కీలక సమావేశం



మంచిర్యాల జిల్లా నవంబర్ 11 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఈరోజు రాష్ట్రంలోని హమాలీ కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, బోర్డు ఏర్పాటు దిశగా కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, సంబంధిత అధికారులు, హమాలీ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి డా. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, కష్టపడి పనిచేసే కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు, వారి సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేసే దిశగా సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు తన వంతు కృషి

పెర్క శ్యామ్ గారికి ఘన సన్మానం..



పెద్దపల్లి జిల్లా నవంబర్ 11 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.కాంగ్రెస్ కమిటీ (ఓబిసి) అధికార ప్రతినిధిగా నియమితులైన జననేత పెర్క శ్యామ్ గారిని వైట్ హౌస్ లో పెద్దపల్లి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాచూరి శ్రీకాంత్
పెద్దపల్లి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఐఎం మూర్తి గార్లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

శాంతిఖని అమ్మవారి ఆలయ ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో ఆర్. ప్రవీణ్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంతెలుగు ఖ24 న్యూస్ -- ప్రతినిధి కాసిపేటబెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని మైనింగ్ కంపెనీ వద్ద నిర్మించిన అమ్మవారి ఆలయ ఐదవ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు రేణికుంట్ల ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జీఎం రాధాకృష్ణ, గని మేనేజర్‌తో పాటు ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు, సింగరేణి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల ప్రవీణ్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తెలుగు కే న్యూస్ ప్రతినిధి -- కాసిపేట:బెల్లంపల్లి పట్టణంలోని బూడిదగడ్డ బస్తీకి చెందిన కుసుమ మమత--శ్రీనివాస్ దంపతుల కుమార్తె గాయత్రి, బాల సృజన్ కుమార్‌ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర నాయకులు రేణికుంట్ల ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నూతన వధూవరులను పూలమాలలతో అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు.

18 ఎకరాల భూమి సమస్యపై

దళిత రైతులకు న్యాయం చేయాలి

-- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



తెలుగు కే న్యూస్ ఎల్బీనగర్ హయత్‌నగర్ మండల పరిధిలోని సర్వే నంబర్ 255/1లో ఉన్న 18 ఎకరాల భూమికి సంబంధించిన సమస్యను వెంటనే పరిష్కరించి, బాధిత దళిత రైతులకు న్యాయం చేయాలని ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కోరారు.

సుమారు 70 సంవత్సరాలుగా ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళిత రైతుల భూములను డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పేరుతో ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులు ప్రస్తుతం తమ హక్కులు, పరిహారం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

ఈ భూమికి సంబంధించిన వివాదం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, భూమి హక్కులకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, అర్హులైన బాధిత రైతులకు న్యాయం జరిగేలా సంబంధిత రెవెన్యూ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సుధీర్ రెడ్డి కోరారు.

2022లో బీఆర్ఎస్ ప్రభుత్వం బాధిత రైతులకు ఎకరానికి 500 గజాల స్థలం కేటాయించే విధంగా నిర్ణయం తీసుకుని, అందుకు సంబంధించి సంతకాలు కూడా సేకరించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం దళిత రైతుల విషయంలో 500 గజాల స్థానంలో 300 గజాల స్థలం ఇవ్వాలని ప్రతిపాదించడం సరికాదని అన్నారు. భూములు కోల్పోతున్న బాధిత రైతులకు న్యాయమైన నష్టపరిహారంగా ప్రతి ఒక్కరికీ 600 గజాల స్థలం కేటాయించాలని సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు.

అదేవిధంగా సాహెబ్‌నగర్ శ్రీ వెంకటేశ్వర కాలనీ వీకర్ సెక్షన్, సర్వే నంబర్ 71/1లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 58, 59 జీఓల కింద దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అందులో 59 జీఓ కింద సుమారు 23 మంది ఒక్కొక్కరు రూ. 1,55,000 చొప్పున చెల్లింపులు కూడా చేశారని పేర్కొన్నారు.

రెవెన్యూ అధికారులు ఈ స్థలాలను పరిశీలించి, లబ్ధిదారుల జాబితా కూడా రూపొందించారని తెలిపారు. అక్కడ పేద, మధ్యతరగతి కుటుంబాలు సుమారు 80 గజాల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారని, అయినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం వారికి పట్టాలు ఇవ్వకుండా నిలిపివేసిందని అన్నారు.

వెంటనే ఈ అంశాలపై సమగ్రంగా పరిశీలించి, అర్హులైన పేదలకు పట్టాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో రైతులు కటేపాక స్కైలాబ్, గంగాని నాగేష్, దుబ్బాక నవీన్, జయ ఈశ్వర్, బోడ శ్రీరాములు, కటేపాక ప్రవీణ్, గంగాని శ్రీను, బోడ శ్రవణ్, గంగాని ప్రవీణ్ తదితరులతో పాటు శ్రీ వెంకటేశ్వర కాలనీ వీకర్ సెక్షన్ మాజీ అధ్యక్షులు కృష్ణ, బొమ్మడ శీను, రామాచారి, లక్ష్మణ్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

యాదమరి మండలంలో పదవ తరగతి ఎస్. ఏ 1. పరీక్షలకు అబ్జర్వేర్స్ గా హైస్కూల్ ఉపాధ్యాయులు



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలంనవంబర్ 11 తెలుగు కే న్యూస్ యాదమరి మండలంలో గొల్లపల్లి హై స్కూల్ నుండి ఉపాధ్యాయులు సమ్మేటివ్ అసెస్మెంట్ వన్ మిషన్ మార్చ్ లో భాగంగా 10వ తరగతి విద్యార్థుల పరీక్షలకు స్కూల్ స్థాయి అబ్జర్వ్స్ గా కే.గొల్లపల్లి హై స్కూల్ నుంచి సీనియర్ గణిత ఉపాధ్యాయులు కె.కనకాచారి మూడు రోజులు నుంచి ప్రభుత్వ అధికారులు ఆదేశాల మేరకు వెళుతున్నారు. మొదటిరోజు బంగారుపాళ్యం ఎగువ రాగమని పెంట హై స్కూల్ కు మిగిలిన రెండు రోజులు డీ.కే చెరువు హై స్కూల్ కి అబ్జర్వర్ గా వెళ్ళినారు. పరీక్ష కేంద్రం నందు మొబైల్స్ ఫోన్స్ అనుమతించలేదు. అలాగే పరీక్షలు చూసి రాసేదానికి అనుమతి లేదు, పరీక్షల కు విద్యార్థులు చక్కగా చదివి రాసే విధానాన్ని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. కె.మజీద్ సాహెబ్ పాల్గొన్నారు. అలాగే పి గొల్లపల్లి నుంచి కే షణ్ముగం కొటాల హైస్కూల్ నకు అబ్జర్వ్ గా వెళుతున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు

యాదమరిలో 6 మంది నిందితులను పోలీసులు అరెస్టు



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలం నవంబర్ 11 తెలుగు కే న్యూస్ యాదమరిలో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి 6 మంది అరెస్ట్. యాదమరి మండల పరిధిలో విద్యుత్ షాక్ గురై ఒక వ్యక్తి మృతి కి

కారణమైన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన చిత్తూరు రూరల్ వెస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి శ్రీధర్ నాయుడు.చిత్తూరు జిల్లా, యాదమరి మండలం, పాచిగుంట గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల్లో అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చి అడవి జంతువులను వేటాడే క్రమంలో వేణు తండ్రి: రవి అనే వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటనకు సంబంధించిన.వివరాల్లోకి వెళితే, పాచిగుంట గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులు కలిసి వ్యవసాయ పొలాలు మరియు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అడవి పందులు, ఇతర అడవి జంతువులను వేటాడాలని పథకం రూపొందించారు. ఇందులో భాగంగా నరసింహులు మందడి వ్యవసాయ పొలం సమీపంలోని విద్యుత్ స్తంభం నుంచి అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తీసుకొని, బైండింగ్ వైర్లను పొలాల్లో అమర్చి అడవి జంతువులను వేటాడేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.ఈ క్రమంలో గత నెల 29తేదీ రాత్రి సుమారు 9.గంటల సమయంలో విద్యుత్ తీగలకు విద్యుత్ సరఫరా చేసే సమయంలో వారితో పాటు ఉన్న వేణు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగను తాకి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ ఘటనతో భయాందోళనకు గురైన మిగిలిన ఆరుగురు వ్యక్తులు సంఘటనా స్థలం నుంచి వెళ్లిపోయి, విద్యుత్ తీగలు మరియు వాటిని అమర్చడానికి ఉపయోగించిన సామగ్రిని తొలగించి, అడవిలో కాల్చివేసి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ప్రయత్నించారు.ఈ ఘటనపై యాదమరి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 88/2026 విద్యుత్ సెక్షన్ 105 బి ఎన్ ఎస్ ఉ సెక్షన్.135(1)(ఖ) మరియు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా బుధవారం 11వ తేదీన అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్ నాయుడు యాదమరి ఎస్ఐ ఈశ్వర్ మరియు పోలీసు సిబ్బందితో కలిసి యాదమరి గుడియత్తం రహదారిలో ఒటివారిపల్లి వెళ్లే మార్గంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురు నిందితులను సిబ్బంది సహాయంతో చుట్టుముట్టి పట్టుకున్నారు.

ఎల్ నినో పరిస్థితులలో వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల జిల్లా నవంబర్ 11, 2026: తెలుగు కె న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.

ఎల్ నినో పరిస్థితులలో బియ్యం వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో సమత రైస్ డిపో

వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ సదానందం లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. బియ్యం బ్యాగ్ ను 1 వేయి 352 రూపాయలు, బి.పి.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 482 రూపాయలు, బి.పి.టి. పాత బియ్యం 1 వేయి 638 రూపాయలు, హెచ్.ఎం.టి. పాత బియ్యం బస్తా 1 వేయి 950 రూపాయలు, జె.ఎస్.ఆర్. పాత బియ్యం 1 వేయి 976 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు.

అనంతరం చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ లలో శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ రైస్ డిపో, దేవుడా రైస్ డిపో వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బియ్యం విక్రయ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. కొత్త బియ్యం బ్యాగ్ ను 1 వేయి 430 రూపాయలు, బి.పి.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 612 రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 898 రూపాయలు, హెచ్.ఎం.టి. పాత బియ్యం బస్తా 1 వేయి 976 రూపాయలు, జె.ఎస్.ఆర్. పాత బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున నిర్ణీత గరిష్ట ధరలకు విక్రయించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాలతో, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం అందించాలని, భోజనం నాణ్యత, వంటశాల పరిసరాలు, పరిశుభ్రత తదితర అంశాలను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని, ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి జి.ఓ. నంబర్ 76, 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులు, భూ భారతి కార్యక్రమం, భూముల రీ-సర్వే, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. జి.ఓ. నం. 58, 59 లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు పెంపు



మంచిర్యాల జిల్లా నవంబర్ 11, 2026, తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు పెంపుతెలంగాణ ఇంటర్ బోర్డు ఫిబ్రవరి 2027లో నిర్వహించనున్న పరీక్షల ఫీజు చెల్లింపు గడువును పొడిగించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్స్ విజ్ఞప్తుల మేరకు బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 13వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చు. అనంతరం రూ. 100 ఆలస్య రుసుముతో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు ఫీజు చెల్లించే అవకాశం కల్పించింది. ఈ ఆలస్య రుసుము మొత్తాన్ని ఈ నెల 21వ తేదీలోపు బోర్డు ఖాతాలో జమ చేయాలని అన్ని కళాశాలలకు సూచించింది.

మంచిర్యాల జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి,



మంచిర్యాల జిల్లా నవంబర్ 11 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశము జిల్లా కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించుకుని జిల్లా కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ వర్ష బావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు మంచిర్యాల జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, జిల్లాలో కరువు పరిస్థితులను సమగ్రంగా అంచనా వేసి, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంతోపాటు సాగునీరు, తాగునీరు, పశుగ్రాస సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జిల్లాలో నెలకొన్న వర్షా భావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని, పంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం, సాగునీరు అందక పెట్టుబడులు నష్టపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా చిన్న, సన్న కారు రైతులు కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారుతోందని, జిల్లాలో కరువు తీవ్రమవుతున్న క్షేత్రస్థాయిలో అంచనా వేసి, బాధిత రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని, వ్యవసాయానికి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు వరి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు పత్తి మిర్చి పంటలకు ఎకరాకు 50, వేల రూపాయలు, కూరగాయలలు, ఇతర పంటలకు ఎకరాకు 20, వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని, గ్రామాలు, పట్టణాల్లో తాగు నీటి కొరత నివారణకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని, పశువులకు మేత కొరత లేకుండా ఉచితంగా లేదా రాయితీపై పశుగ్రాసం సరఫరా చేయాలని, గ్రామస్థాయి నుంచి కరువు ఉపశమన చర్యలు ప్రారంభించి, గ్రామాల వారిగా పంట నష్టం, తాగునీరు ఎద్దడి, పశు గ్రాస సమస్యలను గుర్తించి బాధితులకు సహాయం అందించాలని, కరువు కారణంగా ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కార్మికులు, కవులు కౌలు రైతులు, చిన్న సన్న కారు రైతుల కోసం ఉపాధి హామీ పనులను విస్తరించి, అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని, రబీ సాగు సాధ్యం కానీ ప్రాంతాల్లో రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని, నీరు అందుబాటులో ఉన్న బోరు బావుల వినియోగంలో రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, చెరువులు, బావులు, భూగర్భ జలాల లభ్యతను బట్టి ఆరుతడి పంటల సాగుకు అవకాశం కల్పించాలని, కౌలుకు భూములు తీసుకొని సాగు చేసిన వాస్తవ సాగు దారు లను గుర్తించి వారికి కూడా పడ్డ నష్టపరిహారం అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధర లభించని సందర్భాల్లో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, భూగర్భ జలాలు, తాగు, సాగు నీటి లభ్యతపై సామగ్ర వివరాలు వెల్లడించాలని, నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పరిశ్రమలకు సరపర చేస్తున్న నీటిని సమీక్షించి ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, కరువు ప్రభావిత పేద కుటుంబాల ఆహార భద్రత కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 నిత్యవసర వస్తువులు సరపర చేయాలని, కరువు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచన వేయాలని, జిల్లా పరిధిలో పరిష్కరించగల సమస్యలపై వెంటనే చర్యలు చేపట్టి, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసిన అంశాలపై సమగ్ర నివేదికలు పంపించాలని, రైతులకు హామీలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా ఆర్థిక సహాయం అందించాలని, కరువు ప్రభావంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోకుండా, గ్రామీణ ప్రజల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి కరువు బాధిత రైతులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, ఇందారపు రాజేష్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, నరాల ప్రహ్లాద్ కౌలు రైతు ల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఎలిగేటి భీమేష్, ఎడ్ల బావు, కమ్మరి చంద్రయ్య, గజ్జల వెంకన్న, కంబాలరాజం, మాడవిదౌలత రావు, చెన్నూర్ శంకర్, ఎలగల సంపత్, అశోక్, అంకుష్, తదితరులు పాల్గొన్నారు,

నిద్ర లేవగానే కాఫీ తాగొచ్చా?

ప్రతి ఒక్కరి ఉదయం భిన్నంగా ప్రారంభమవుతుంది. కొంతమంది నడక తర్వాత నిమ్మరసం తాగుతారు. మరికొందరు బెడ్‌పైనే కాఫీ కోసం తహతహలాడుతుంటారు. అయితే, నిద్ర లేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉన్నవారిలో మీరు కూడా ఒకరైతే, అలా చేయకుండా ఉండండి. లేచిన ఒక గంట వరకు మనం కాఫీ ఎందుకు తాగకుండా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.నిద్రలేచిన గంటలోపు కాఫీ తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. దీనికి కొన్ని కారణాలున్నాయి. నిద్ర లేవగానే కాఫీ తాగితే చురుగ్గా ఉండేందుకు దోహదపడుతుందని భావిస్తుంటారు. కానీ నిజం అందుకు విరుద్ధంగా ఉంది. పగటిపూట మన మెదడు అడెనోసిన్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తుందని, అది నిద్రపోయేలా చేస్తుందని నిపుణులు అంటున్నారు. మనం ఎక్కువసేపు మెలకువగా ఉన్నప్పుడు మెదడులో అడెనోసిన్ తయారవుతుంది. దీని వల్ల మనకు నిద్ర రావడం మొదలవుతుంది. కానీ మనం కెఫీన్ తీసుకున్న వెంటనే అది అడెనోసిన్ రిసెప్టర్లను అడ్డుకుంటుంది.

మైదా పిండి ఎక్కువగా తింటున్నారా..?

ప్రస్తుత రోజుల్లో మైదాపిండి వాడకం విపరీతంగా పెరిగిపోయింది. మార్కెట్లో దొరికే చాలా రకాల ఆహార పదార్థాలలో మైదాపిండిని విపరీతంగా ఉపయోగిస్తున్నారు. బిస్కెట్లు, బ్రెడ్డు, పఫ్‌లు, రోల్స్, పిజ్జా, బర్గర్, మంచూరియా, సమోసా ఇలా ఏది చూసినా మైదాతోనే తయారు చేస్తుంటారు. గోధుమ పిండి కి బదులుగా మైదాపిండిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.. ముఖ్యంగా హోటల్స్ రెస్టారెంట్లు ఉపయోగించే చపాతీ, పూరి లలో కూడా ఈ మైదాపిండిని ఉపయోగిస్తున్నారు. మైదాలో ఎలాంటి పోషకాలు ఉండవు. కేలరీలు ఎక్కువగా ఉంటాయి. గోధుమ పిండిలో ఫైబర్, విటమిన్లు, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు ఉంటాయి. రిఫైన్ చేసిన పిండిలో ఈ పోషకాలు ఉండవు, ఫైబర్ కంటెంట్ కూడా సున్నా ఉంటుంది. మైదాతో తయారు చేసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తింటే అనారోగ్య సమస్యలు తప్పవు. మరి మైదా పిండి ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మైదాపిండి మిమ్మల్ని ఎక్కువ సేపు నిండుగా ఉంచదు. ఇది ఆకలిని ప్రేరేపిస్తుంది. మీరు ఆహారం ఎక్కువగా తినేలా ప్రోత్సహిస్తుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఇది ఇన్సులిన్ స్రావాన్ని పెంచుతుంది. దీని కారణంగా బరువు కూడా పెరుగుతారు. ఊబకాయానికి కూడా దారితీస్తుంది. మైదా పిండిలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది.? మైదాలో అలోక్సాన్ పుష్కలంగా ఉంటాయి,